www.aksharadarbar.com
శనివారం 02, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :30 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 05

కేసీఆర్ ను కలిసిన వద్దిరాజు..! వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

భూకబ్జాదారులపై ఉక్కుపాదం!

- కలెక్టర్, ఎస్పీ విచారణ చేపట్టాలి
- కబ్జా కోరులు అరాచకాలకు పాల్పడితే సహించం..
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

05

రాజకీయాలకు వన్నెతెచ్చిన వ్యక్తి శ్రీపాదరావు..

- ఉన్నత విలువలకు ప్రతిరూపం..
- స్పీకర్ గా చరిత్రలో నిలిచారు..
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

02

బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్..

తొమ్మిది మందితో తొలి జాబితా
తెలంగాణ లో 17 స్థానాలకు.. 9 స్థానాలు ప్రకటన

తెలంగాణ లోక్ సభకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీజేపీ విడుదల చేసింది. రాష్ట్రంలో 17 స్థానాలు ఉండగా.. 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సికింద్రాబాద్- కిషన్ రెడ్డి, కరీంనగర్- బండి సంజయ్, నిజామాబాద్- అరవింద్, జహీరాబాద్ - బీబీ పాటిల్, మల్కాజిగిరి - ఈటెల రాజేందర్, హైదరాబాద్ -మాధవీలత, చేవెళ్ల- విశ్వేశ్వర్ రెడ్డి, భువనగిరి- బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్- భరత్ ప్రసాద్, (ఎంపీ రాములు తనయుడు) పేర్లను బీజేపీ అధిష్ఠానం ఖరారు చేసింది. - అక్షర దర్బార్, వరంగల్



ఆయన మాటంటే మాటే ప్రజా సేవలో డీఎంఆర్

అన్నదాత నుంచి అసెంబ్లీ వరకు అడుగులు..

జనమే.. మాధన్న బలం..!

– సెంటర్ స్ప్రెడ్ లో..

ఆయన లక్ష్యం ఒక్కటే.. ప్రజాసేవ.. ఆయన ధ్యేయం పేదల అభ్యున్నతి.. సమస్యలు ఎక్కడుంటే ఆయన అక్కడ ప్రత్యక్షమవుతారు. ఎవరు ఏ పని చెప్పిన చేస్తారు. ఆపదలో ఉన్నవారికి ఆత్మబంధువు.. పేదలకు పెద్దన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఆయన జీవిత గమనంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశారు.. గెలుపు.. ఓటములు ఆయనకు లెక్క కాదు. ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా.. తాను అనుకున్న గమ్యం వైపు అడుగులు వేస్తున్నారు. రైతుగా మొదలైన ఆయన ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి అసెంబ్లీలో అడుగుపెట్టారు. సర్పంచిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన ఎమ్మెల్యేగా ప్రజా సేవలో తరిస్తున్నారు. ఎక్కడున్నా, ఏహోదాలో ఉన్నా.. ఆపదలో మాధన్న అంటే నేనున్నా అంటూ భరోసా ఇస్తారు. పేదలకు ఆప్తుడు.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.. ఆయన కుటుంబ నేపథ్యం, రాజకీయ ప్రయాణం, ఆయన జీవిత గమనంలో కష్ట, నష్టాలు, గెలుపు, ఓటములు, ఆయన విజయాల తీరుతెన్నులపై 'అక్షర దర్బార్ స్పెషల్ స్టోరీ' మీ కోసం..

- అక్షర దర్బార్, నర్సంపేట ప్రతినిధి

- సర్పంచ్ నుంచి మొదలై ఎమ్మెల్యే వరకు..
- ప్రజా సమస్యలు, అన్యాయాలపై పోరాటం...
- 24 గంటలు ప్రజలతోనే..
- తప్పు చేసిన అధికారులు, నాయకులకు సింహస్వప్నం దొంతి
- ఢిల్లీ లో మంచి పలుకుబడి కలిగిన నేత
- మాదవ్ జీ అంటూ రాహుల్ గాంధీ పలకరింత
- పార్టీ అధిష్ఠానంతో సత్సంబంధాలు..
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై స్పెషల్ స్టోరీ..

11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం

సీఎం రేవంత్ రెడ్డి

ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇల్లు లేని అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు.

— అక్షర దర్బార్, వరంగల్

పరిహారం పంపిణీపై విచారణ

02

- అకాల వర్షాల వల్ల పంటలను కోల్పోయిన రైతులు
- ఎకరానికి రూ.10 వేల పరిహారం అందజేతకు నిర్ణయం
- నర్సంపేట డివిజన్ లో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

నివాళులర్పిస్తున్న సింగరేణి సీఎండీ ఎన్. బలరాం

మల్హర్ లో నివాళులర్పిస్తున్న నాయకులు

ఉన్నత విలువలకు ప్రతిరూపం
శ్రీపాదరావు

- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం
- ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం కొనియాడారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం జరిగిన దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకల్లో సింగరేణి సీఎండీ బలరాం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్), ఎన్వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జె.అల్విన్, (ఈడి కోల్ మూమెంట్) జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్), ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేడుకలు

అక్షర దర్బార్, మల్హర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 87వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, తహసీల్దార్ శ్రీనివాస్, జెడ్పీటీసీ కోమల, వైస్ ఎంపీపీ బడితల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ ఏనుగు నాగరాణి, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, ఇప్ప మొండయ్య తదితరులు పాల్గొన్నారు

మహానేత శ్రీపాదరావు..
భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకల ను పురస్కరించుకుని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి కలెక్టర్ భవేష్ మిశ్రా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు పేద ప్రజలకు సేవకుడిగా పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు సన్నిహితుడిగా ఉంటూ అభివృద్ధిలో పాలుపంచుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఏవో మహేష్ బాబు పాల్గొన్నారు.

ములుగు ఏసీగా మహేందర్ జీ
బాధ్యతల స్వీకరణ..

అక్షర దర్బార్, ములుగు: ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా మహేందర్ జీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వేణుగోపాల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసిన మహేందర్ జీ నియమితులయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసిన మహేందర్ జీ గతంలో ములుగులో కూడా ఆర్డీవోగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా మహేందర్ జీని అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

హన్మకొండ ఏసీగా వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్, హనుమకొండ : హన్మకొండ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా ఎ.వెంకట్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నుంచి బదిలీపై హన్మకొండ జిల్లాకు వచ్చారు.కాగా, ఇక్కడ పని చేసిన మహేందర్ జీ బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డికి పలువురు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న చైర్మన్ వేములపల్లి సుబ్బారావు

నేటి విద్యార్థులే..
రేపటి భావిభారత నిర్మాతలు

గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు

ఘనంగా గీతాంజలి డిజి స్కూల్ వార్షిక వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. శనివారం గీతాంజలి డిజి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల ఆటపాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణ, ప్రతాప్, కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిహారం పంపిణీపై
విచారణ..

- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు
- ఎకరానికి రూ.10 వేల పరిహారం అందజేతకు నిర్ణయం
- రెండు విడతల్లో పరిహారం విడుదల
- నర్సంపేట డివిజన్ లో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు
- క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సర్కారుకు నివేదిక

అక్షర దర్బార్, వరంగల్: కొద్ది నెలల క్రితం వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలో అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం పరిహారం పంపిణీపై వ్యవసాయ శాఖ విచారణ జరిపింది. ఈ మేరకు నివేదిక తయారుచేసి తాజాగా ప్రభుత్వానికి అందజేసింది. గత సంవత్సరం జనవరి, మార్చి, ఏప్రిల్ నెలలో ఆకాల వర్షాల వల్ల వరంగల్ జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జనవరిలో కురిసిన అకాల వర్షం వల్ల సుమారు రూ.9 కోట్ల పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అంచనాలు వేశారు. ఇందులో మిర్చి పంట నష్టమే రూ.7 కోట్లు ఉంది. మార్చి నెలలో కురిసిన అకాల వర్షాల వల్ల ఇదే జిల్లాలో సుమారు రూ.60 కోట్లకు పైగా పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపారు. ఏప్రిల్ నెలలో కూడా అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాలను సర్కార్ కు నివేదించారు. మార్చి 23న దుగ్గొండి మండలంలోని అడవి రంగాపురం గ్రామాన్ని సందర్శించి అకాల వర్షం వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఆ తర్వాత ప్రభుత్వం ఈ మేరకు జనవరి, మార్చి నెలలకు సంబంధించిన పంట నష్టం పరిహారాన్ని ఈ జిల్లాకు రెండు విడతల్లో రూ.69 కోట్లు విడుదల చేసింది. ఈ పరిహారాన్ని బాధిత రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.

అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు..

పంట నష్టపరిహారం పంపిణీలో అక్రమాలు జరిగాయని రైతు సంఘాల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా నర్సంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో ఈ అక్రమాలు చోటు చేసుకున్నాయని ఫిర్యాదుల సారాంశం. ఈ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యవసాయ అధికారి అన్నీ తానై ఈ అక్రమాలకు దన్నుగా నిలిచినట్లు ఫిర్యాదారులు పేర్కొన్నారు. పంట నష్టం జరగని, అసలే వ్యవసాయ భూమిలేని రైతుల పేర్లు పరిహారం జాబితాలో చేరాయని, అధికార పార్టీ నేతలు సూచించిన పేర్లకే పంట నష్టపరిహారంలో ప్రాధాన్యం దక్కిందని తెలిపారు. సదరు అధికారి అక్రమాలకు పాల్పడడం వల్ల వాస్తవంగా పంట నష్టపోయిన అనేకమంది రైతులకు పరిహారం అందలేదని ఫిర్యాదులో వివరించారు. ఇందుకు బాధ్యుడైన వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విచారణకు ఆదేశాలు

రైతు సంఘాల ఫిర్యాదుతో ప్రభుత్వం ఇటీవల నర్సంపేట వ్యవసాయ డివిజన్ లో జరిగిన పంట నష్టం పరిహారం పంపిణీపై వ్యవసాయ శాఖను విచారణకు ఆదేశించింది. దీంతో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ తమ శాఖ అధికారులతో నర్సంపేట వ్యవసాయ డివిజన్ లో క్షేత్రస్థాయిలో పంట నష్టపరిహారం పంపిణీపై విచారణ జరిపించారు. పరిహారం పొందిన రైతులకు పంట నష్టం జరిగిందా? వారికి వ్యవసాయ భూమి ఉందా? లేదా? ఎంత విస్తీర్ణం భూమి ఉంటే ఎంత విస్తీర్ణం పంటకు పరిహారం అందింది? అనే వివరాలను సమగ్రంగా సేకరించి నివేదిక రూపొందించారు. ఈ నివేదికను మూడు రోజుల క్రితం ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది. ఈ విచారణలో ఏం తేలింది, ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోబోతుంది అనేది ప్రస్తుతం చర్చనీయమైంది.

జనమే.. మాధన్న..! బలం..!

ఆయన మాటంటే మాటే | ప్రజా సేవలో డీఎంఆర్

- అన్నదాత నుంచి అసెంబ్లీ వరకు అడుగులు..
- సర్పంచ్ నుంచి మొదలై ఎమ్మెల్యే వరకు..
- ప్రజా సమస్యలు, అన్యాయాలపై పోరాటం...
- 24 గంటలు ప్రజలతోనే..
- తప్పు చేసిన అధికారులు, నాయకులకు సింహస్వప్నం దొంతి
- ఢిల్లీలో మంచి పలుకుబడి కలిగిన నేత
- మాదవ్ జీ అంటూ రాహుల్ గాంధీ పలకరింత
- పార్టీ అధిష్ఠానంతో సత్సంబంధాలు..
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై స్పెషల్ స్టోరీ..

ఆయన లక్ష్యం ఒక్కటే.. ప్రజాసేవ.. ఆయన ధ్యేయం పేదల అభ్యున్నతి.. సమస్యలు ఎక్కడుంటే ఆయన అక్కడ ప్రత్యక్షమవుతారు. ఎవరు ఏ పని చెప్పిన చేస్తారు. ఆపదలో ఉన్నవారికి ఆత్మబంధువు.. పేదలకు పెద్దన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఆయన జీవిత గమనంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశారు.. గెలుపు.. ఓటములు ఆయనకు లెక్క కాదు. ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా.. తాను అనుకున్న గమ్యం వైపు అడుగులు వేస్తున్నారు. రైతుగా మొదలైన ఆయన ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి అసెంబ్లీలో అడుగుపెట్టారు. సర్పంచిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన ఎమ్మెల్యేగా ప్రజా సేవలో తరిస్తున్నారు. ఎక్కడున్నా, ఏహోదాలో ఉన్నా.. ఆపదలో మాధన్న అంటే నేనున్నా అంటూ భరోసా ఇస్తారు. పేదలకు ఆప్తుడు.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.. ఆయన కుటుంబ నేపథ్యం, రాజకీయ ప్రయాణం, ఆయన జీవిత గమనంలో కష్ట, నష్టాలు, గెలుపు, ఓటములు, ఆయన విజయాల తీరుతెన్నలపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ మీ కోసం..

- అక్షర దర్బార్, నర్సంపేట ప్రతినిధి

(వంగాల ప్రేమ్ సాగర్ రెడ్డి)

చెన్నారావుపేట మండలం అమీనాబాద్ కు చెందిన దొంతి నర్సింహారెడ్డి, కాంతమ్మ దంపతుల సంతానం దొంతి మాధవరెడ్డి. 1961 ఆగస్టు 18న జన్మించారు. డిగ్రీ వరకు చదువుకున్నారు. భార్య శాలినిరెడ్డి, కుమారుడు అవియుక్త్ రెడ్డి, కూతురు అనన్యరెడ్డి.

దొంతి రాజకీయ చరిత్ర

దొంతి మాధవరెడ్డి (డీఎంఆర్) తొలుత 1981 వ సంవత్సరంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అనంతరం 20 ఏళ్ల వయస్సులో 1981– 88 వరకు అమీనా బాద్ గ్రామ సర్పంచ్ గా ఎన్నిక పని చేశారు. అతి చిన్న వయస్సులో సర్పంచ్ గా ఎన్నికై రికార్డు సృష్టించారు. 1981– 2014లో సింగిల విండో చైర్మన్ గా పనిచేశారు. 1995– 2000 వరకు (డీసీసీబీ) చైర్మన్ ఆఫ్ డిస్ట్రిక్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ వరంగల్ కు, 2012–2014 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, 2014– 2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా 2024లో ఎమ్మెల్యే ఎన్నికై ప్రజలకు సేవ చేశారు.

ఒక్క సారి డిసైడ్ అయితే..

వ్యక్తుల జీవితాల్లో ఆటుపోట్లు, గెలుపోటములు సహజం. అన్నింటి సమహారమే మానవ జీవితం. అయితే డీఎంఆర్ సాధించిన విజయాల కంటే వైఫల్యాలు ఎక్కువ అయినా ఏ రోజు కుంగిపోలేదు.. గెలుపు లో పొంగిపోలేదు. గెలుపును ఎలా స్వీకరిస్తారో.. ఓటమిని కూడా అంతే హుందాగా స్వీకరిస్తారు. కార్యకర్తలందరినీ సమానంగా చూస్తారు. అందుకే ఆయన్ని ఎవరు కూడా కమాండ్ చేయలేరు. అలా అని ఎవరు ఆయన ముందు మాట్లాడానికి సంకోచించరు. సామాన్యుడి నుంచి ఉన్నతస్థాయి వరకు ప్రతి ఒక్కరితో మాట్లాడి ఎవరి పరపతికి లొంగకుండా సూటిగా చెప్పి స్వతంత్రంగా వ్యవహరిస్తారు. ఒకసారి ఒక నిర్ణయానికి వచ్చాక వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదు. ఇలా ముక్కసూటిగా ఉండటం వల్ల చాలా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. కానీ అంతిమంగా లాభపడ్డ సమయం లేకపోలేదు. ఏదేమైనా తన ఆత్మశక్తిపై తనకు ఎంతో అపారమైనా నమ్మకం.

సమస్యల గుర్తింపునకు పాదయాత్రలు

నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రలు చేపట్టారు. అనాటి పాలకపక్షం కార్యకర్తలు, నాయకులను బెదిరించి, కేసులు పెట్టి తమ పార్టీలో చేరాలని ఒత్తిడి చేసినా.. తను నమ్ముకున్నకార్యకర్తలకు అండగా నిలిచి వారికి కొండంత ధైర్యం కల్పించారు. అనేక మంది పాలకపక్షం ప్రలోభాలకు లొంగి తనను పార్టీనీ వీడిన యువతను ప్రోత్సహిస్తూ వారి వెన్నంటే ఉన్నారు.

ప్రజా సేవలో దొంతి..

మాధన్నా అంటే నేనున్నా.. అంటారు దొంతి. నిస్వార్ధమైనా.. నిరాడంబరమైనా.. నికుశలమైనా.. వ్యక్తిత్వం ఆయన సొంతం. పాలక పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఒక్కటే నమ్ముకున్న ప్రజల కోసమే తన తపన.. ఆరాటం... చిన్నాపెద్దా తేడా లేకకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. ప్రజాసమస్యలే తన సమస్యలుగా భావించే వ్యక్తిగా వాటి పరిష్కారమయ్యే వరకు విశ్రమించరు.

ఇండిపెండెంట్ గా గెలిచి మాతృ పార్టీలోకి...

2014 అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీలో కొందరి నాయకుల వల్ల టిక్కెట్ రాలేదు. ప్రజల కోరిక మేరకు ఇండిపెండెంట్ గా పోటీ చేసి భారీ మెజార్టీ సాధించారు. నమ్ముకున్న పార్టీ నమ్మించి మోసం చేసిన ఏఐసీసీ పెద్దల సూచన మేరకు తిరిగి సొంత పార్టీలో చేరారు. అధికార దాహంతో గెలిచిన ఎమ్మెల్యేలు అధికార పక్షంలోకి లైను కడుతున్న సమయంలో సైతం తాను నమ్ముకున్న పార్టీలో రాహల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. దీంతో పార్టీ పెద్దల దగ్గర మంచి పలుకుబడి సంపాదించారు. రాహల్ గాంధీ, రేవంత్ రెడ్డి, జానారెడ్డితోపాటు పార్టీలో మిగిలిన పెద్దల తోనూ సత్సంబంధాలు ఉన్నాయి.

అక్రమార్కుల పాలిట సింహస్వప్నం..

నియోజకవర్గంలోని ఎవరికి అన్యాయం జరిగిన సహించరు డీఎంఆర్ . ప్రజలకు ఆపదొస్తే తనకు ఆపద వచ్చినట్టే భావిస్తారు. ఆయన అక్రమార్కుల పాలిట సింహస్వప్నం. మాధవరెడ్డి నుంచి ఫోన్ వచ్చిందంటే ఎవరైనా ప్రజలకు న్యాయం చేయాల్సిందే. పార్టీలో గ్రూపులు, వ్యక్తిగత ఆరోపణలు సహించరు. పార్టీ విజయంలో కార్యకర్తల పాత్ర కీలకమని నమ్మిన నాయకుల్లో మాధవరెడ్డి ఒకరు. గత ఎన్నికల్లో తన ద్వారా అనేక విధాలుగా ఆర్ధికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదిగి పేరు సంపాదించుకుని స్వార్ధంతో ఎంతో మంది పార్టీ ఫిరాయించిన మొక్కొవొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. ప్రజలు ఉంటే చాలు తప్పక విజయం సాధిస్తామని నమ్మన వ్యక్తి ఆయన.

ప్రజా సేవలో దొంతి..

మాధన్నా అంటే నేనున్నా.. అంటారు దొంతి. నిస్వార్ధమైనా.. నిరాడంబరమైనా.. నికుశలమైనా.. వ్యక్తిత్వం ఆయన సొంతం. పాలక పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఒక్కటే నమ్ముకున్న ప్రజల కోసమే తన తపన.. ఆరాటం... చిన్నాపెద్దా తేడా లేకకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. ప్రజాసమస్యలే తన సమస్యలుగా భావించే వ్యక్తిగా వాటి పరిష్కారమయ్యే వరకు విశ్రమించరు.

ప్రజలతో మమేకం..

డీఎంఆర్ ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు తన నియోజకవర్గ ప్రజల పైనే ధ్యాసే. ఉదయం ఇంటి వద్దకు వచ్చిన వారి వ్యధలు, సమస్యలు విని పరిష్కారానికి తరిస్తుంటారు. సత్వరమే పరిష్కారమయ్యే పనులను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారమయ్యేలా చూస్తారు. ఆపదలో ఉన్నవారిని ఆసుపత్రులకు వెళ్లి సంబంధిత యజమాన్యాలతో మాట్లాడుతారు. విద్య పరంగా విద్యాసంస్థల అధిపతులతో మాట్లాడి ఆర్ధిక సహాయం అందిస్తారు. అనేక మంది పేద విద్యార్ధులకు విద్య, వైద్య సేవలందించేందుకు ఆర్థిక సహకారం అందించారు. నియోజకవర్గంలో కలియ తిరుగుతూ చావులు, బతుకులు, శుభకార్యాలకు వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పెద్దన్నలా తీర్చుతూ వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

సంక్షేమాన్ని అందించిన శ్రీపాదరావు

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

అక్షర దర్బార్, హనుమకొండ: ఎన్నో పదవులను నిర్వహించి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడు తూ.. ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా పనిచేయడం గొప్ప విషయమని, శాసనసభను నడిపించడంలో స్పీకర్ గా శ్రీపాదరావు హుందాగా వ్యవహరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, డీఆర్వో వై.వి.గణేష్, డీ ఆర్డీవో నాగ పద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భ గవాన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీ ఎస్వో వసంతలక్ష్మి, అగ్రికల్చర్ జేడీ రవీందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ డీడీ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

పల్స్ పోలియోకు సర్వం సిద్ధం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నాయి. ఇందులో భాగంగా మార్చి 3న ఆదివారం జిల్లాలో పల్స్ పోలియో చుక్కల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్యశాఖ అధికారులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచారు. జిల్లాలో మొత్తం ఐదేళ్లలోపు పిల్లలు 34,728 మంది ఉన్నారు. 14 పీహెచ్ సీల్లో 296 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 14 మొబైల్ టీమ్స్ , 14 ట్రాన్సిస్ట్ పాయింట్స్ ఏర్పాటు చేశారు. చుక్కలు వేయించుకొని వారికి మార్చి 4, 5 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని డీఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

హీరో గోపీచంద్ శనివారం వరంగల్ నగరానికి వచ్చారు. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంటుకు వచ్చిన ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. - అక్షర దర్బార్, హన్మకొండ

శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అక్షర దర్బార్, హనుమకొండ : శివారాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమ కొండలోని ప్రసిద్ధ వేయి స్థంబాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామి మహా శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 11 వరకు వేయి స్థంబాల గుడిలో నిర్వహించనున్న శ్రీ రుద్రేశ్వర స్వామి మాహా శివరాత్రి బ్రహ్మోత్స వాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, కార్పొరేటర్ తోట వెంకటే శ్వర్లు, హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కు మార్ యాదవ్, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడిశెట్టి సతీష్, హన్మకొండ సీఐ సతీష్ తది తరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో జీరో బిల్లు..

అక్షర దర్బార్, నర్సంపేట : గృహలక్ష్మి పథకంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని 18వ వార్డు ఆర్య సమాజ్ భవనంలో జీరో పథకాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. యూనిట్లలోపు విద్యుత్ వినియోగం జరిగిన వినియోగదారు లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు.

ఒకేసారి మూడు ఉద్యోగాలు..

పట్టుదలతో సాధించిన సునీత రెడ్డి

సునీత రెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి : రేగొండ మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సామల రాజిరెడ్డి-లక్ష్మీ దంపతుల కూతురు సామల సునీత రెడ్డి అత్యంత ప్రతిభ కనబర్చి ఒకేసారి మూడు ఉద్యోగాలు సంపాదిం చింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ఉద్యోగం సాధించడమే కష్టతరమైన ఈ రోజుల్లో గురుకుల టీచర్, జేఎల్ (కామర్స్), పిజిటి (సోషల్) పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంకు, జూనియర్ లెక్చరర్ 32వ ర్యాంకులతో ఉద్యోగాలు సాధించింది. పట్టుదలతో చదివి మూడు ఉద్యోగాలు సాధించిన సునీత రెడ్డిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

అక్షర దర్బార్, కాశీబుగ్గ : నగరంలోని 36వ డివిజన్ చింతల్ కు చెందిన ఆత్మకూరి అనిల్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సుస్మిత గార్డెన్ యజమాని ఎల్.శ్రీనివాస్ శనివారం మృతుడికి నివాళులర్పించి, దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

భూకబ్జాదారులపై కఠిన చర్యలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవా లని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమార్కులకు కొమ్ము కాసి పేదల కడుపు కొట్టేందుకు భూకబ్జాదారులను పెంచి పోషించిందని విమర్శించారు. జిల్లాలో ఏవరైనా భూఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.. భూపాల పల్లి జిల్లా కేంద్రంలో విలువైన భూములను కబ్జా చేసేందుకు కొంతమంది దళారులు వివిధ రూపాల్లో ప్రయత్నం చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకునే విధంగా రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించాలని కోరారు. భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.

స్పీకర్ ను కలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

అక్షర దర్బార్, వర్ధన్నపేట: తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్దన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

స్పీకర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హరిత హోటల్ లో అగ్ని ప్రమాదం

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో అగ్నిప్ర మాదం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం కిచెన్ లో అకస్మాత్తుగా మంటలు చెలరే గాయి. క్షణాల్లో చుట్టుముట్టగా, హోటల్ ఆవరణ అంతా దట్టమైన పొగ ఆవరించింది. దీంతో సిబ్బంది, కార్మికులు బయటకు పరుగులు తీశారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకు న్నారు. అయితే ఈ ఘటనలో కిచెన్ లోని వస్తు సామగ్రి చాలా కాలిపోయిందని, భారీగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో ఏఎస్పీ ఆకస్మిక తనిఖీ..

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు అధికారుల చర్యలపై ఆరా తీశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఆయనవెంట భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ ఉన్నారు.